ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం 12 సెప్టెంబర్ 2026

### ముదిరాజ్ సంఘం నేత కన్నుమూత

# అంబర్‌పేటలో విషాదం.!

**పుట్టి యాదగిరి ముదిరాజ్ మృతితో సంఘం నాయకుల్లో దిగ్భ్రాంతి**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12:**



అంబర్ పేట తిరుమలనగర్‌కు చెందిన ముదిరాజ్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పుట్టి యాదగిరి ముదిరాజ్ (68) శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. యాదగిరి మృతితో ముదిరాజ్ సంఘం నాయకులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ యాదగిరి మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం అంబర్‌పేట శ్మశానవాటికలో బంధువులు, నాయకులు, అభిమానుల అశ్రునయనాల మధ్య యాదగిరి అంత్యక్రియలు నిర్వహించారు.

# అప్పట్ల నిమజ్జన్ జోర్దార్..

# ఇప్పట్ల ఆగమన్ ధూంధాం...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12:**వినాయక చవితి వేడుకల్లో ట్రెండ్ మారుతోంది. గతంలో గణపయ్య నిమజ్జనం సమయంలోనే భారీ ఊరేగింపులు, సందడి కనిపించేది. ప్రస్తుతం నిమజ్జనానికి ముందే గణపయ్య ఆగమన్ పేరుతో గల్లీ గల్లీలో ధూంధాం మొదలైంది. మహారాష్ట్ర సంప్రదాయంగా వచ్చిన ఆగమన్ వేడుకలు హైదరాబాద్‌లోనూ ఊపందుకున్నాయి. అయితే అక్కడ భజనలు, సంప్రదాయ వాయిద్యాలతో గణపయ్యకు స్వాగతం పలికే పద్ధతికి భిన్నంగా ఇక్కడ సిటీలో డీజేలు, భారీ లైటింగులు, డ్యాన్సులు, భారీ వాహనాలతో ఆగమనాలు నిర్వహించడం కొత్త ట్రెండ్‌గా మారింది. చవితికి రెండ్రోజుల ముందే నగరంలోని పలు ప్రాంతాల్లో గణేష్ మండపాలు ముస్తాబయ్యాయి. విగ్రహాలను మండపాలకు తీసుకొచ్చే సమయంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొంటూ సందడి చేస్తున్నారు.. అయితే "వాళ్ల గణేష్ ఆగమనం గ్రాండ్‌గా ఉంటే.. మనది ఇంకా గ్రాండ్‌గా ఉండాలి" అన్న పోటీ ధోరణి కూడా కనిపిస్తోంది.




**ఆగమనం సరే.. ఆర్భాటం ఎందుకంటున్న జనం**

గణపయ్యకు స్వాగతం పలకడం భక్తిలో భాగమే అయినా.. భారీ శబ్దాలు, డీజేలు, లైటింగులు, ఊరేగింపులతో సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు అధిక శబ్దంతో ఇబ్బంది పడుతున్నారని పలువురు చెబుతున్నారు. మరోవైపు ఊరేగింపుల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో వాహనదారులు కూడా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు."గణపయ్యను తీసుకొచ్చే భక్తి ఉండాలి కానీ.. పక్కింటోళ్లకు గోస ఉండకూడదు" అని స్థానికులు అంటున్నారు.

**భక్తి పోటీనా.. బిల్డప్ పోటీనా?**

గణపయ్య ఆగమనంలో డీజేల సంఖ్య, వాహనాల సంఖ్య, లైటింగ్ హంగామా విషయంలో పోటీ పెరుగుతుండటంపై పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "వాళ్లు నాలుగు డీజేలు పెట్టింద్రు.. మనం ఆరు పెడదాం" అన్న ధోరణి భక్తి కంటే బిల్డప్‌కే ప్రాధాన్యం ఇస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గణపయ్యకు ఎవరి ఆగమనం గ్రాండ్‌గా ఉందన్నది కాదని.. భక్తి, సేవ, ఐక్యతే ముఖ్యమని పలువురు సూచిస్తున్నారు. ఆగమనం జోష్‌గా ఉండాలి.. కానీ జనాలకు గోస కాకూడదు అంటున్నారు. ఆగమనం అదిరిపోవాలే.. కానీ...ఆర్భాటం మాత్రం తగ్గాలే.. ఇదే ఈసారి గణపయ్య సందేశం!

- ➢భజనల భక్తి అయిపాయే.. డీజేల మోత మెదలాయే
- ➢వాళ్లది గ్రాండ్ అంటే..మనది డబుల్ గ్రాండ్..భక్తికంటే బిల్డప్పే బేజార్!
- ➢సంప్రదాయం పక్కకెళ్లింది.. షో పుటప్ ఎక్కువైంది.
- ➢మహారాష్ట్ర సంప్రదాయం హైదరాబాద్‌లోకి..
- ➢కానీ సిటీలో మాత్రం ఫుల్ లొల్లి లొల్లి!
- ➢ఆగమన్‌లోనే ఇంత హంగామా.. నిమజ్జన్‌కు ఇంకెంత రచ్చ?
- ➢గణపయ్య ఆగమన్ లో కొత్త ట్రెండ్ షురూ!



లా అండ్ ఆర్డర్ ఎక్కడక్కా?..
**మాక్ అసెంబ్లీలో మాటల మంటలు!**

2 లో




**మోదీ చేతుల్లో పుతిన్--జిన్‌పింగ్.. బ్రిక్స్ ఫొటోతో వరల్డ్ షేక్!**

2 లో



**బ్రిక్స్ గెస్టులకు రాజసం.. జైపూర్ పాత్రల్లో ఇండియన్ దమ్!**

2 లో



**దేశీ టెస్లా దూసుకెళ్లే.. డ్రైవర్ నిద్రపోయినా సఫారీ!**

3 లో

## మట్టి కుప్పలు.. బురద తిప్పలు.. అంబర్‌పేట్ జనం గరం!

**రోడ్డు కట్టరా బాబూ.. లేక మేమే కట్టుకోవాలా?**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12:**



అంబర్‌పేట్ మహంకాళి దేవాలయం--బొడ్రాయి మధ్య సర్వీస్ రోడ్డుపై మట్టి, చెత్తకుప్పలు తొలగించకపోవడంపై జనం గరం అయ్యారు. సర్వీస్ రోడ్డు నిర్మాణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహంకాళి ఆలయం వద్ద సంతకాల సేకరణ చేపట్టారు. వై.శంకర్‌గౌడ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ఏడెల్లి అజయ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ము, రాత్రిళ్లు గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక చవితి నేపథ్యంలో భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తారని తెలిపారు. అధికారులు స్పందించకపోతే మట్టి కుప్పలు మేమే తొలగించి.. రోడ్డు మేమే నిర్మించుకుంటాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో దడిగ జగన్, బి.మోహన్‌గౌడ్, పి.మహేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య పండుగకు పోలీసుల పక్కా బందోబస్తు!

**శాంతి.. సామరస్యం, సేఫ్టీ మత్రం చెప్పిన సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12:**



గణేష్ ఉత్సవం ప్రశాంతంగా, సేఫ్‌గా నిర్వహించేందుకు అంబర్‌పేట్ మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన మీటింగ్‌కు అడిషనల్ డీసీపీ నరసయ్య, ఏసీపీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు. గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఊరేగింపుల్లో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూడటం, నిర్దేశిత మార్గాలు, సమయాలు పాటించడం, రోడ్లపై అనవసర అడ్డంకులు పెట్టకపోవడంపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పుకార్లు, రెచ్చగొట్టే పోస్టులకు దూరంగా ఉండాలని సూచిస్తూ.. "సేఫ్‌గా జరుపుకోండి.. శాంతియుతంగా పండుగ చేసుకోండి" అని పోలీసులు డీసీపీ మేడం పిలుపునిచ్చారు.

## మట్టి గణపతే మస్తు..పర్యావరణానికి పక్కా ఫ్రెండ్లీ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12:**



అంబర్‌పేట్ డివిజన్ బాపూనగర్ అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఉద్యమ నేత మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ చేపట్టారు. జీహెచ్ఎంసీ సిబ్బంది సహకారంతో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ.. మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగంతో పర్యావరణానికి నష్టం కలగడంతో పాటు భవిష్యత్ తరాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కిషోర్, డీఈ రఘు, ఎస్ఎఫ్ఏలు భాష, అరుణ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు రాహుల్ ముదిరాజ్, రాకేష్, బాబురావు, అఖిల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట్ జనం డిమాండ్.. సంతకాలతో గరం గరం నిరసన!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12**




:అంబర్‌పేట్ సర్వీస్ రోడ్డు నిర్మాణ సంఘాల ఐక్యవేదిక జేఏసీ పిలుపుతో గోల్నాక 6 నంబర్ ఎక్స్‌రోడ్‌లో జనం గళమెత్తారు. మహంకాళి దేవాలయం--బొడ్రాయి మధ్య పేరుకుపోయిన మట్టి కుప్పలను జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే తొలగించి సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరుతూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రంపై సంతకాల సేకరణ చేపట్టారు. రాజకీయ పార్టీలకతీతంగా బస్తీ, కాలనీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై "అమ్మవారి గుడి ముందు మట్టి కుప్పలు తొలగించండి.. సర్వీస్ రోడ్డు నిర్మించండి అంటూ నినదించారు. కార్యక్రమంలో ఇంద్రసేన యాదవ్, నర్సింగ్ యాదవ్, ఎం.రవీందర్ గౌడ్, జి.జంగయ్య, ఏ.సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## థాయ్‌లాండ్‌లో తెలంగాణ యోగా కిర్రాక్..

**బాలముకుంద్‌కు బ్రాంజ్ బహుమతి!**

**ఇండియా తరఫున బరిలోకి.. ఆసియా-పసిఫిక్ వేదికపై అదరగొట్టిన తారికెరె నారాయణ**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12**




:తెలంగాణకు చెందిన అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు బాలముకుంద్ తారికెరె నారాయణ థాయ్‌లాండ్‌లో సత్తా చాటారు. ఈనెల 7న రాయాంగ్‌లోని స్టార్ కన్వెన్షన్‌లో డబ్ల్యూఎఫ్ఎఫ్ వై ఎస్ ఐ ఆధ్వర్యంలో జరిగిన ఆసియా-పసిఫిక్ అంతర్జాతీయ యోగాసన పోటీల్లో మాస్టర్స్ విభాగంలో భారత్ తరఫున పోటీ చేసి కాంస్య పతకం, ట్రోఫీ కైవసం చేసుకున్నారు. తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక యోగా అథ్లెట్‌గా నిలిచారు. పోటీల్లో భారత్‌తో పాటు శ్రీలంక, మలేషియా, థాయ్‌లాండ్ క్రీడాకారులు పాల్గొన్నారు. గతంలో కొలంబోలో 2024లో స్వర్ణం, ట్రోఫీతో పాటు జీవిత సాఫల్య పురస్కారం, 2025లో కౌలాలంపూర్‌లో రజతం, ట్రోఫీ సాధించి తన ప్రతిభ చాటారు.

## వంద రోజులు అన్నరు.. వెయ్యి రోజులు దాటినయ్!

**హామీలెక్కడ. లెక్కలెక్కడ కాంగ్రెస్ సర్కారుపై ఎర్రబోలు ఫైర్**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12:**



ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబోలు నరసింహారెడ్డి మండిపడ్డారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి.. 1000 రోజులు దాటినా హామీలు పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. మహిళలకు రూ.2,500, వృద్ధులు, వితంతువులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, 2 లక్షల ఉద్యోగాలు, పూర్తి రూ.2 లక్షల రుణమాఫీ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌లో తులం బంగారం, దళితబంధు కింద రూ.12 లక్షలు తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ప్రకటించిన 420 హామీలపై ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు చెప్పాలన్నారు. ప్రజా సమస్యలు, హామీలపై అసెంబ్లీలో ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం ప్రజల గొంతు నొక్కేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మట్టి గణపతే ముద్దు.. పర్యావరణానికి మేలు!

**పద్మ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 12:?**



అంబర్‌పేట్ మెయిన్‌రోడ్డులోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బాగ్ అంబర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజుతో కలిసి ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా "మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం" అంటూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పీఓపీ విగ్రహాలకు దూరంగా ఉండి మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఎంసీ రఘు, ఏఈ కిషోర్, దడిగె జగన్, పద్మజ, గోవిందు అర్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్ శనివారం 12 సెప్టెంబర్ 2026


# క్రికెట్ కిక్కు.. రేపు ఆదివారం డబుల్ ధమాకా!
## మగాళ్ల టీ20కి మజా.. లేడీస్ ఫైనల్‌కు జజ్బా!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:**

రేపు ఆదివారం క్రికెట్ ఫ్యాన్స్‌కు పక్కా డబుల్ ధమాకా.. సాయంత్రం 7 గంటలకు ఢిల్లీలో భారత్--అఫ్గాన్ తొలి టీ20 సమరం. శ్రేయస్ అయ్యర్ సేన.. వైభవ్ సూర్యవంశీ, అభిషేక్, సంజూ, బుమ్రాతో క్లీన్‌స్వీప్ ఖతర్నాక్ ప్లాన్ లో ఉంది. మ్యాచ్ ఫ్యాన్‌కోడ్‌లో లైవ్. రాత్రి 8 గంటలకు దుబాయ్‌లో భారత్--శ్రీలంక మహిళల ఆసియా కప్ ఫైనల్. వరుసగా పదోసారి ఫైనల్ చేరిన హర్మన్‌ప్రీత్ సేన.. ఏడుసార్లు కొట్టిన కప్‌కు ఎయిత్ టైటిల్ మస్త్ టార్గెట్.. గత ఫైనల్లో ఓడించిన శ్రీలంకపై ఈసారి బద్లా తీర్చుకునే చాన్స్. సోనీ లివ్, సోనీ స్పోర్ట్స్‌లో లైవ్.



## ఆర్మీ అకాడమీలో క్రీడా సందడి..
## 4,944 మంది విద్యార్థుల సత్తా!

**ఇయ్యాల్టి న్యూస్, మేడ్చెల్, సెప్టెంబర్ 12:**

మేడ్చల్ మల్కాజిగిరి ఆర్మీ స్పోర్ట్స్ అకాడమీ వేదికగా ఈ నెల 8 నుంచి 11 వరకు నిర్వహించిన 70వ SGFI కీసర--కాప్రా జోనల్ టోర్నమెంట్ గ్రాండ్ గా ముగిసింది. జోనల్ సెక్రటరీ అవుసుల మనోహర్ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో విభాగాల్లో అండర్-14, అండర్-17 బాలబాలికలు పోటీపడ్డారు. మొత్తం 4,944 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 బాలుర క్రికెట్ జట్ల ఎంపికలు సైతం నిర్వహించారు. 126 మంది పీఈటీలు, కోచ్‌లు, అధికారులు పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, నిర్వాహకులను కమిటీ అభినందించింది.

## లా అండ్ ఆర్డర్ ఎక్కడక్కా?..
### మాక్ అసెంబ్లీలో మాటల మంటలు!




సబితక్క ఫైర్.. తలసాని రివర్స్ పంచ్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 12:తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన మాక్ అసెంబ్లీలో లా అండ్ ఆర్డర్‌పై మాటల యుద్ధం ముదిరింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సర్కారుపై నిప్పులు చెరిగారు. “ఇది ప్రజా పాలన కాదు.. భయానక పాలన” అంటూ పోలీస్ వ్యవస్థపై ఘాటు కామెంట్లు చేశారు. గంజాయి, నేరాలు, మహిళలపై దాడులు పెరిగాయని ఆరోపిస్తూ.. పోలీస్ ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం చేతిలో హోంశాఖ ఉండటంతోనే పరిస్థితి ఇలా ఉందన్నారు. ఇదే టైమ్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్ రివర్స్ పంచ్ ఇచ్చారు. తనను విమర్శిస్తే ఊరుకునేది లేదంటూ ఘాటుగా స్పందించారు. “నాకు హిట్లర్ ఆదర్శం.. తిక్కలేస్తే లోపలేయిస్తా” అంటూ చేసిన వ్యాఖ్యలు మాక్ అసెంబ్లీలో మరింత కాక రేపాయి.



# మోదీ చేతుల్లో పుతిన్-జిన్‌పింగ్..
# బ్రిక్స్ ఫొటోతో వరల్డ్ షేక్!
### ఒకే ఫ్రేమ్‌లో ముగ్గురు బడా లీడర్లు.. గ్లోబల్ పాలిటిక్స్‌లో కొత్త లెక్కలు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:**

న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ సమ్మిట్ లో ఓ ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ప్రధాని మోదీ మధ్యలో.. అటు పుతిన్, ఇటు జిన్‌పింగ్.. ముగ్గురూ చేతులు పట్టుకుని నవ్వుతూ కనిపించిన సీన్ నెట్టింట కిర్రాక్ చర్చకు దారితీసింది. రష్యా--చైనాతో భారత్ దోస్తీ బలపడుతుండటం.. అదే టైమ్‌లో అమెరికా, యూరప్‌తోనూ సంబంధాలు కొనసాగుతుండటంతో ఈ ఫొటోకు జియోపాలిటిక్స్‌లో స్పెషల్ ఇంపార్టెన్స్ వచ్చింది. గ్లోబల్ సౌత్‌కు ప్రపంచ నిర్ణయాల్లో మరింత వాటా ఉండాలంటూ మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం, ఏకపక్ష యుద్ధాలకు వ్యతిరేకంగా ఢిల్లీ డిక్లరేషన్ కు బ్రిక్స్ దేశాలు మద్దతు తెలిపాయి.

## బ్రిక్స్ గెస్టులకు రాజసం.. జైపూర్ పాత్రల్లో ఇండియన్ దమ్!
### వంటకానికో డిజైన్.. అతిథుల కోసం స్పెషల్ ట్రీట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:**

బ్రిక్స్ సదస్సు నిర్వహణను భారత్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మీటింగ్‌లో మోడ్రన్.. ఆతిథ్యంలో పక్కా ఇండియన్ టచ్ తో విదేశీ అతిథులకు వడ్డించే వంటకాల కోసం జైపూర్‌లో ప్రత్యేకంగా తయారు చేసిన కస్టమ్ డిజైన్ పాత్రలు రెడీ చేశారు. ఒక్కో వంటకానికి ఒక్కో స్టైల్ పాత్రలో సర్వ్ చేయనున్నారు. రాజస్థానీ కళ, భారతీయ సంప్రదాయం, రాజరిక వైభవం ఉట్టిపడేలా వీటిని డిజైన్ చేశారు. జైపూర్‌కు చెందిన అరుణ్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఈ ప్రత్యేక పాత్రలను తయారు చేసింది. బ్రిక్స్ డైనింగ్ హాల్‌లో ఈ పాత్రలే ఇప్పుడు స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్నాయి. భారతీయ వంటకాల రుచితో పాటు.. వాటి వడ్డింపు స్టైల్‌తోనూ అతిథులకు దేశీ దమ్ చూపించేందుకు భారత్ పక్కా ప్లాన్ వేసింది.




# గ్లోబల్ సౌత్‌కు గట్టి వాయిస్..
## బ్రిక్స్‌లో మోదీ బిగ్ బ్లూప్రింట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12**

:న్యూఢిల్లీలో 18వ బ్రిక్స్ సదస్సు షురూ అయ్యింది. అధ్యక్షత వహించిన ప్రధాని మోదీ.. గ్లోబల్ సౌత్‌కు అంతర్జాతీయ నిర్ణయాల్లో బలమైన గొంతు ఉండాలన్నారు. ఇతరులు పెట్టిన రూల్స్ ఫాలో అయ్యే రూల్ టేకర్గా కాకుండా.. రూల్స్ తయారు చేసే రూల్ షేపర్ గా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ మార్పుకు భారత్ లీడ్ చేస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచ పాలనా వ్యవస్థలో సంస్కరణలు అవసరమని, బ్రిక్స్‌ను మరింత బలోపేతం చేయాలని అన్నారు. రాబోయే 20 ఏళ్ల కోసం 10 అంశాల రోడ్‌మ్యాప్ ప్రతిపాదించారు. ఇందులో ఐరాస భద్రతా మండలి సంస్కరణలకు ప్రాధాన్యం ఇచ్చారు. ప్రపంచ ఆర్థిక సంస్థల్లో ఓటింగ్ హక్కులు, నాయకత్వ స్థానాలు ప్రస్తుత ఆర్థిక వాస్తవాలకు తగ్గట్టు ఉండాలని డిమాండ్ చేశారు. “అధికార పిరమిడ్” లెక్కలు మారాల్సిందే అంటూ మోదీ గట్టిగా చెప్పారు.




## హైదరాబాద్‌కు కొత్త గవర్నెన్స్..
### బ్లూ సిటీ, గ్రీన్ సిటీ టార్గెట్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 12**



:హైదరాబాద్‌ను బ్లూ సిటీ.. గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లు--2026ను మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాబోయే 30 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని క్యూర్ చట్టంలో మార్పులు చేస్తున్నామని తెలిపారు. మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్‌ను ప్రపంచ నగరాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్తామన్నారు. హైదరాబాద్ వైభవాన్ని కాపాడుతూనే ఆధునిక అవసరాలకు తగ్గట్టు పాలనను అప్‌డేట్ చేస్తామన్నారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. పెట్టుబడులు వెల్లువెత్తేలా “క్యూర్.. ప్యూర్.. రేర్” నినాదంతో దూసుకెళ్తామని స్పష్టం చేశారు.



## కేసులు మాపై..
## మిస్ వరల్డ్‌పై
## కంప్లైంట్ ఏమైంది?

కేటీఆర్ క్వశ్చన్.. పోలీసులపై గరం గరం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 12:**

అసెంబ్లీ గేటు దగ్గర గందరగోళం నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై లైంగిక వేధింపుల కేసులపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. “ఈ చెత్త కేసులను కోర్టులో ఫైట్ చేస్తాం” అన్న ఆయన.. మిస్ వరల్డ్ పోటీల సమయంలో మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై చర్యలేమయ్యాయని డీజీపీని ప్రశ్నించారు. ఆమెను హైదరాబాద్‌లో ధనవంతులైన స్పాన్సర్లను అలరించాలంటూ ఒత్తిడి చేశారని ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో విచారణకు ఆదేశించింది. అయితే కాంగ్రెస్ నేతలపై వచ్చిన ఆరోపణలపై పోలీసులు ఇంకా యాక్షన్ తీసుకోలేదా? అంటూ కేటీఆర్ నిలదీశారు. “నిందితులను పోలీసులు కాపాడుతున్నారా?” అని ప్రశ్నిస్తూ.. రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు.

## ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ జోష్..
### ఉత్తర తెలంగాణకు కొత్త ఫ్లైట్!

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, సెప్టెంబర్ 12:**



ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల కల త్వరలో నిజం కానుంది. వ్యూహాత్మక ఆదిలాబాద్‌లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్--ఏఏఐ జాయింట్ యూజర్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు కీలక అడుగులు పడ్డాయి. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడుతో కిషన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పనులు స్పీడప్ చేసేందుకు రక్షణ, పౌర విమానయాన శాఖలు, తెలంగాణ ప్రభుత్వం నుంచి నోడల్ అధికారులను నియమించనున్నారు.సుమారు 2.75 కి.మీ. రన్‌వే, ప్యాసింజర్ టెర్మినల్, ఎయిర్‌క్రాఫ్ట్ పార్కింగ్, హ్యాంగర్లు, మెయింటెనెన్స్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే వైమానిక దళం వద్ద 369.45 ఎకరాలు ఉండగా, అదనంగా 1,500 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తర తెలంగాణలో కనెక్టివిటీ, పెట్టుబడులు, ఇండస్ట్రీకి కొత్త జోష్ వస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## పహల్గామ్‌పై బ్రిక్స్ గర్జన..
### టెర్రరిజంపై జీరో టాలరెన్స్!



26 ప్రాణాల బలిదానానికి గ్లోబల్ ఖండన.. భారత్‌కు దౌత్య జోష్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:**

ఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమ్మిట్ లో పహల్గామ్ ఉగ్రదాడిపై సభ్యదేశాలు గట్టిగా స్పందించాయి. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని సంయుక్త ప్రకటనలో తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదానికి నిధులు, సీమాంతర టెర్రరిజం, ఉగ్రులకు సేఫ్ హెవెన్లను వ్యతిరేకిస్తూ జీరో టాలరెన్స్ వైఖరిని స్పష్టం చేశాయి. ఉగ్రవాదులపై చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చిచెప్పాయి. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదని బ్రిక్స్ నేతలు స్పష్టం చేశారు. వరుసగా రెండోసారి పహల్గామ్ దాడి ప్రస్తావన రావడం భారత్‌కు దౌత్యపరంగా బిగ్ విక్టరీగా విశ్లేషకులు చెబుతున్నారు.

## బ్రిక్స్ ఫస్ట్ డే ఫినిష్.. డిక్లరేషన్ ఓకే..
### బాంబ్ మెయిల్ కలకలం!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:**

న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సు తొలిరోజు ముగిసింది. ప్రధాని మోదీ ఢిల్లీ డిక్లరేషన్ ఆమోదం పొందిందని ప్రకటించారు. బ్రిక్స్ 20 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా రెండు ప్రత్యేక స్టాంపులను విడుదల చేశారు. ప్రపంచ నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. ఇదే టైమ్‌లో బ్రిక్స్ సదస్సుకు బాంబు బెదిరింపు ఈమెయిల్ రావడం కలకలం రేపింది. గాంధీనగర్‌లోని గుజరాత్ సచివాలయం, బ్రిక్స్ సదస్సును పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ పంపాడు. పోలీసులు ఈమెయిల్ ఐపీ ఆధారంగా డియోఘర్‌కు చెందిన యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆకతాయితనమా.. ఇంకేదైనా కారణమా అన్న కోణంలో విచారణ సాగుతోంది. బెదిరింపు మెయిల్‌తో ఖాకీలు అలర్ట్.. బ్రిక్స్ భద్రత కట్టుదిట్టం చేసిర్రు

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాలి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# వైల్డ్‌కార్డ్ పుకార్లకు ఫుల్‌స్టాప్.. సుప్రీతా క్లారిటీ మస్త్ క్లియర్!






**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12:**

బిగ్‌బాస్-10లో సుప్రీతా ఎంట్రీ ఇస్తుందంటూ జరుగుతున్న ప్రచారానికి ఆమె చెక్ పెట్టారు. షోలో పాల్గొనే ఆఫర్ తనకు వచ్చినా.. తల్లి సురేఖావాణి ఆందోళనలతో తాను దూరంగా ఉండాలని డిసైడ్ అయ్యానన్నారు. హౌస్‌లో భావోద్వేగాలను కంట్రోల్ చేయగలనా? అన్న సందేహం అమ్మకు ఉన్నప్పుడు.. ఆమె మాట కాదని లోపలికి వెళ్లడం తనకు ఇష్టం లేదన్నారు. ముందే వచ్చిన సాధారణ ఎంట్రీ ఆఫర్‌ను అమ్మ కోసం వదులుకున్నానని, ఇప్పుడు వైల్డ్‌కార్డ్‌తో వెళ్లే ఛాన్సే లేదని తేల్చేశారు. హౌస్‌లోకి నో ఎంట్రీ.. కానీ బయట నుంచి బిగ్‌బాస్‌కు ఫుల్ ఫ్యాన్! ఒక్క ఎపిసోడ్ కూడా మిస్ కాకుండా చూస్తున్నానని సుప్రీతా చెప్పడంతో పుకార్లకు బ్రేక్ పడింది.



# శశి నుంచి స్టార్‌దాకా.. రాశి సింగ్ కిర్రాక్ జర్నీ!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12:**

పసుపు రంగు ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌కు మ్యాచింగ్ చీర కట్టుకుని, చేతులెత్తి హుందాగా ఇచ్చిన పోజు ఇప్పుడు నెటిజన్లను తెగ అట్రాక్ట్ చేస్తోంది. మెరిసే జువెలరీ, కాన్ఫిడెన్స్‌తో కూడిన చూపులు ఆమె సహజ అందానికి మరింత నూర్ తెచ్చాయి. సంప్రదాయ ?అందానికి మోడ్రన్ గ్లామర్ టచ్ ఇస్తూ.. శశి నుంచి స్టార్‌డమ్ దాకా రాశి సింగ్ జర్నీ కిర్రాక్‌గానే సాగుతోంది!..




# పూల్‌సైడ్‌లో ప్రిషా జల్వా.. లుక్ చూస్తే మైండ్ ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12**

లేత నీలం రంగు పూల డిజైన్ వన్‌పీస్ స్విమ్‌సూట్‌లో పూల్ అంచున కూర్చున్న ప్రిషా రాజేష్ సింగ్ ఫుల్ జల్వా చూపిస్తోంది. కూల్ లుక్‌కు కాన్ఫిడెంట్ పోజ్ తోడవడంతో ఫోటోకు మరింత నజాకత్ వచ్చింది. పూల్‌సైడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఆమె స్టైల్ నెటిజన్ల చూపులను తనవైపు తిప్పుకుంటోంది. సింపుల్ లుక్.. స్టన్నింగ్ ల్వా ప్రిషా స్టైల్‌కు సోషల్ మీడియాలో ఫిదా అవుతున్న ఫ్యాన్స్..

# సంక్రాంతి బరిలో చిరు..
## 'కాకా'కు కాక రేపుతున్న 'విశ్వంభర'!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12:**



వాయిదాల మీద వాయిదాలు.. ఇప్పుడు సంక్రాంతి ఫైటా.. చిరంజీవి 'విశ్వంభర' రిలీజ్‌పై మరోసారి కొత్త టాక్ నడుస్తోంది. 2027 సంక్రాంతికి సినిమాను బరిలో దింపాలని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. అదే పండక్కి చిరు--బాబీ కాంబోలో 'కాకా' ముందే అనౌన్స్ కావడంతో మెగా ఫ్యాన్స్‌లో క్యూరియాసిటీ పెరిగింది. రెండు సినిమాలు ఒకేసారి వస్తే రిలీజ్ ప్లాన్ ఎలా ఉంటుందన్నది ఇప్పుడు హాట్ టాపిక్. వశిష్ఠ డైరెక్షన్‌లో, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ ఫాంటసీ మూవీకి భారీ వీఎఫ్ఎక్స్ పనులు జరిగాయి. ఓటీటీ డీల్ కూడా కొలిక్కి వస్తున్నట్లు టాక్. అయితే రిలీజ్ డేట్‌పై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం లేదు.. అసలు ఫైనల్ ఫైటు ఎప్పుడో చూడాలి..



# సిగ్నల్ రాలే.. చివరికి ఉద్యోగినే టవర్‌కు కట్టేసిన్రు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:**

ఉత్తరప్రదేశ్ ఫతేపూర్ జిల్లా హర్దౌలీ గ్రామంలో జియో నెట్‌వర్క్ సమస్యతో జనాల సబ్ర్ ఖతమ్ అయింది. రోజుల తరబడి కాల్స్, ఇంటర్నెట్ సరిగా పనిచేయకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్థులు.. కంపెనీ పనిపై వచ్చిన ఓ ఉద్యోగిని చుట్టుముట్టి సమీప మొబైల్ టవర్‌కు తాళ్లతో కట్టేశారు. "నెట్‌వర్క్ సెట్ అయ్యేదాకా నిన్ను విడిచేది లేదు" అంటూ వార్నింగ్ ఇచ్చారు. ఈ సీన్‌ను వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఉద్యోగిని సేఫ్‌గా విడిపించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని గ్రామస్థులకు క్లాస్ ఇచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# దేశీ టెస్లా దూసుకెళ్లే.. డ్రైవర్ నిద్రపోయినా సఫారీ!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12**

: సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ ఎద్దుల బండి వీడియో నెటిజన్లకు మస్త్ షాక్ ఇస్తోంది. పాతకాలపు బండికి మోడ్రన్ టచ్ ఇచ్చిన రైతు.. సీటింగ్, సస్పెన్షన్, కవర్డ్ రూఫ్ లాంటి సౌకర్యాలు జోడించి ఏకంగా లగ్జరీ వాహనంలా తయారు చేసిన్రు. ఎద్దులు నడుస్తుంటే బండి కూడా కారు మాదిరి స్మూత్‌గా దూసుకెళ్తోంది. దీంతో నెటిజన్లు దీనికి "దేశీ టెస్లా" అంటూ ముద్దుపేరు పెట్టేశారు. "ఆటోపైలట్ అవసరమే లేదు.. ఎద్దులే డ్రైవర్లు!" అంటూ కామెంట్లు చేస్తున్నారు. పెట్రోల్ లేదు.. పొల్యూషన్ లేదు.. పల్లెటూరి జుగాడ్ మాత్రం అదిరిపోయింది! వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.



# వింక్‌తో దేశం ఫిదా.. ఇప్పుడు లుక్‌తో మతాబ్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12:**

ప్రియా ప్రకాష్ వారియర్ పేరు చెబితే ముందుగా గుర్తొచ్చేది ఆమె కిర్రాక్ వింకే. ఈ స్టైలిష్ ఫోటోలో ముదురు ఎరుపు క్రాప్ టాప్, పింక్ పోల్కా-డాట్ ప్యాంట్‌లో కాన్ఫిడెంట్‌గా పోజిచ్చి ఫ్యాన్స్‌కు ఫుల్ ఖుషీ ఇచ్చారు. నజాకత్, స్టైల్, కాన్ఫిడెన్స్ కలగలిసిన ఈ లుక్ సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. అప్పుడు వింక్‌తో హల్‌చల్ చేసింది..

# కాస్టింగ్ కౌచ్‌కు ఖుషీ ఝలక్.. "నాతో అయితే డమ్మీతో పడుకో!"



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 12:**

నటి, మోడల్ ఖుషీ ముఖర్జీ కాస్టింగ్ కౌచ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అవకాశాల పేరుతో కొందరు డైరెక్టర్లు అనైతిక డిమాండ్లు చేస్తున్నారని ఆరోపించారు. తనకూ ఇలాంటి ప్రపోజల్స్ వచ్చాయని, అయితే తాను భయపడకుండా
గట్టిగానే కౌంటర్ ఇచ్చేదానినని చెప్పారు. తనతో పడుకోవాలనుకుంటే డమ్మీని తీసుకొచ్చి దానికి తన ఫొటో అతికించి, అదే ఖుషీ అనుకుని సరిపెట్టుకోవాలని వ్యంగ్యంగా చెప్పేదానినని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఓ దర్శకుడు తనను ఒక రాత్రికి నిర్మాతకు రూ.లక్షకు అమ్మేయాలని చూసిన ఘటనను కూడా ఆమె ప్రస్తావించారు. అవకాశం కావాలంటే రాజీ పడాలన్న రూల్ ఏ ఇండస్ట్రీలోనూ లేదని ఖుషీ తేల్చిచెప్పారు.

# కన్నతల్లి పేగు బంధమే కట్..
## డబ్బు కోసం దారుణమా?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 12:**



ఏపీ గుంటూరు జిల్లా పొన్నూరులో దారుణ ఘటన కలకలం రేపింది. 8వ వార్డుకు చెందిన లక్ష్మి అనుమానాస్పదంగా మృతి చెందారు. డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో ఆమె కూతురు పుష్పలత.. తన సన్నిహితుడు రాజాతో కలిసి హత్య చేసినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల క్రితం లక్ష్మి బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకున్నట్లు సమాచారం. ఆ డబ్బులు తనకు ఇవ్వాలని కూతురు కోరగా ఆమె నిరాకరించడంతో వివాదం జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం లక్ష్మి హత్యకు గురయ్యారు. సమాచారం అందుకున్న పొన్నూరు అర్బన్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేశారు. అసలు ఏం జరిగింది.. హత్యకు ఎవరి హస్తం ఉంది? అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణలో పూర్తి నిజాలు బయటపడాల్సి ఉంది.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396